

# మోనాలిసా

**శ్రీపతి**

ఉదయం ఆరు గంటలకే ఫోన్ మోగిందీ అంటే అది సుబ్బూనే.

'రాత్రి అబ్రహం లింకన్‌తో భేటీ వేశాను' అన్నాడు సుబ్బు.

మా స్నేహితుల్లో అబ్రహంలు ఉన్నారు. జార్జ్‌లు ఉన్నారు. రిచర్డ్‌లు ఉన్నారు. కాని అబ్రహం లింకన్ గాని జార్జిబుష్ గాని రిచర్డ్ నిక్సన్ గాని లేదు.

'అదేమిటి?' ఆశ్చర్యపోయాను. నా నిద్ర చెడగొట్టిన ఫోన్‌మోతకి ఇబ్బంది పడుతూనే. జార్జి బుష్‌తోనో లేదా బిల్‌గేట్స్‌తోనో కనీసం వార్సెన్ బఫెట్‌తోనో అయితే అర్థం పరమార్థం రెండూ ఉన్నాయి. కాని లింకన్‌తో శతాబ్దాల నాటి ఆ అమెరికా ప్రెసిడెంట్‌ని–'

అమెరికా అధ్యక్ష ఎన్నికల వార్తలు మూలంగానో ఏమో....

'స్వప్నంలోనన్నా లింకన్ కలుసుకున్నందుకు నాకు ఎంతో సంతోషంగా ఉందో..'

మన దేశంలోని ఇంగ్లీష్ పత్రికా ప్రపంచంలో పదవీ విరమణ చేసిన భీష్మ ద్రోణులంతటి కీర్తి ప్రతిష్టలతో మన్ననలు పొందుతున్న సంపాదకులను కలుసుకుని నిత్యం శుశ్రూష చేసే సుబ్బు స్వప్నంలో మరో పురుషుడు అబ్రహం లింకన్‌నే చూస్తే ఎంత పులకరించిపోతాడో ఊహించుకోవచ్చు.

'ఎంత గొప్పగా ఉన్నాడో! ఆ కళ్లల్లో శాంతి, కారుణ్యం బుద్ధభగవాన్‌ని చూసినట్టుంది. మహర్షుల ముఖాల్లో కనిపించే తేజస్సు ఆ ముఖంలో. మన మహాత్మా గాంధీ... గాంధీ అంటే నీవు పొరపడతావో ఏమో అని మహాత్మాగాంధీ అంటున్నాను. మన కరమ్‌చంద్ మోహన్‌దాస్ గాంధీ అన్నమాట. కనీసం స్వప్నంలో ఇంతవరకూ ఒక్కసారి కూడా కన్పించ లేదు. ఎన్నిసార్లు రాజ్‌ఘాట్ దగ్గర మనసారా తనివితీరా మొక్కు కున్నానో' అన్నాడు సుబ్బు. ఆ వాక్యాలు నా మనసులో ఇంకోటి అని అనుకున్నాడో ఏమో – చాలాసేపు నిశ్శబ్దం.

రెండేళ్ల క్రిందటే ఢిల్లీలోని ఒక ప్రసిద్ధ ఆంగ్ల దిన పత్రికలో రిపోర్టర్‌గా చేరిన యువ జర్నలిస్టు సుబ్బు. జె.ఎన్.యులో హిస్టరీలో ఎం.ఫిల్ చేసి

రెండు మూడేళ్లు ఐ.ఎ.ఎస్. కోసం కుస్తీపట్టి నెగ్గుకు రాలేకపోయాడు. ఇప్పుడంటున్నాడు. బ్యూరోక్రసీ. ఒక పెద్ద గండం తప్పిపోయిందని. అతడి తెలివితేటలకి ఐ.ఎ.ఎస్‌లో తొలి పదిమందిలో ఒకడిగా రావలసిన వాడే. అయితే ఆ చదువు మాత్రం తన జర్నలిస్ట్ ఉద్యోగానికి పెద్దగా ఉపయోగపడుతున్నదని చెప్తున్నాడు. వృత్తిపరంగా సుబ్బు జాతీయ, విదేశీయ ప్రముఖుల్ని ఎందరెందరినో నిత్యం కలుసుకుంటూనే ఉంటాడు. ఇదే అవకాశమనుకున్నాడో ఏమో పోయి అబ్రహం లింకన్‌ని స్వప్నంలో కలుసుకున్నాడు.

'ఇంతకీ ఏం మాట్లాడావ్?'

'ప్రపంచ శాంతి గురించి'.

'ఏమన్నాడా మహాపురుషుడు?'

'నవ్వాడు మౌనంగా'

'ఆ నవ్వుతో ముగ్ధుడవై పోయావా నువ్వు?'

'అవును'

'ఇంకా?'

'ప్రపంచీకరణ గురించి'

'నీ మరో ప్రపంచం బుద్ధి పోనిచ్చుకున్నావు కాదు కదా. నల్లజాతి ప్రజలని బానిసత్వపు సంకెళ్లనుంచి కాపాడిన క్రీస్తు ప్రభువు అంతటి ప్రేమ మూర్తి,, ఆ మహాత్మునితో మాట్లాడే మహా భాగ్యం లభించినప్పుడు నువ్వు మాట్లాడేది ప్రపంచీకరణ గురించా? సర్లే ఆ మహాత్ముడు ఏమన్నాడో చెప్పు?'

'లింకన్... లింకనే. పూర్వజన్మలో ఎవరో రుషి ఆ దేశంలో ఒక అమ్మ కడుపులో పుట్టి ఆ దేశ మహానాయకుడైనాడు'

'ఇంతకీ నీ ప్రశ్నకి లింకన్ సమాధానం ఏమిటో ముందు చెప్పు?'

మళ్లీ మౌన మందహాసమే.

'నీ ప్రశ్న అట్లా ఏడ్చింది'

మీరు సమాధానం చెప్పాలి అని పట్టుపట్టాను.

'వసుధైక కుటుంబం అన్న వేదాంత సత్యం ఈ సిద్ధాంతానికి స్ఫూర్తి' అన్నాడు. నాకు నచ్చింది సుమా. ఆయన సమయస్ఫూర్తికి మనసులోనే జేజేలు చెప్పుకున్నాను.

'మీ వంటి మహానేత మా దేశం లోనే పుట్టి ఉంటే తప్పక కాల్చి చంపేసే వారే' అన్నాను.

బుద్ధుడిలా ఓ చిరుదరహాసం, ఆ కళ్లల్లో వెలిగింది.

జె.ఎన్.యులో ఎం.ఫిల్ చేస్తున్నప్పటి నుండి సుబ్బుని నేనెరుగుదును. ఢిల్లీ ఐఐటిలో తెలుగు పండగల్లో మేము కలుసుకునే వాళ్లం.

సుబ్బు వంటివాడికి నేను రాజకీయాలు చెప్పడం విడ్డూరంగా ఉంటోంది. ఢిల్లీలో పత్రికల్లో పతాక శీర్షికల్లో కనిపించే రాజకీయ నాయకుల్ని, పారిశ్రామిక వాణిజ్య రంగాలలోని ప్రముఖుల్ని 'నా మిత్రులు' అని చెప్పుకునే వాడి సాహసానికి హేట్సాఫ్ చెప్పుకోవలసిందే. పత్రికా ప్రపంచంలో కాని, వర్తమాన ప్రపంచ రాజకీయాలలో కాని పెద్దగా పరిచయం లేదు నాకు. వారి గురించి తెలుసుకోవాలన్న ఆసక్తి కూడా కలగలేదు.

ఇక్కడ ఇంకో విషయం కూడా చెప్పుకోవాలి. పత్రికా ప్రపంచంలో భీష్మ ద్రోణులంతటి వాళ్లని అంటారే, అట్లాంటి వాళ్లతో 'సుబ్బు మై యంగ్ ఫ్రెండ్' అని చెప్పించుకోగా నా చెవులతో నేను విన్నాను. అంటే ఆ పెద్దలు సుబ్బులో నిక్షిప్తంగా ఉన్న ప్రజ్ఞా పాటవాలను గుర్తించి ఆశీర్వదించినట్టే కదా.

'ఇంతకీ అబ్రహం లింకన్‌ని ఎక్కడ కలుసుకున్నావ్ మహాత్మా' అబ్రహం లింకన్‌ని తన కళ్లతో స్వయంగా చూసినవారిని మహాత్మా అనాలనిపించే అట్లా అన్నాను.

'అదే విచిత్రం... మాస్కోలోని రెడ్‌స్క్వేర్‌లో. ఆ గోపురాలన్నీ చూసీ చూడనట్లుగా అట్లా ఉన్నాయి. ఇంకో విచిత్రం చెప్పనా? అక్కడ మోనాలీసా చిత్రం తీన్ ఆన్ మెన్‌లోని, మావో సే టుంగ్ చిత్రంలా ఎంత పెద్దగా ఉందో! మా కళ్ల ముందే...'

'గుర్తు తెచ్చుకో సుబ్బూ... నువ్వు లెనిన్‌తో మాట్లాడినావో ఏమో... లింకన్ కాదేమో. రెడ్ స్క్వేర్ అంటున్నావు కదా?'

నాకూ సందేహమే. లెనిన్ కాకపోవచ్చు. లింకన్‌తోనే మాట్లాడి ఉండొచ్చు. మరి రెడ్ స్క్వేర్ అంటున్నాడేమిటి?

'మరోసారి గుర్తు తెచ్చుకో సుబ్బూ. అది రెడ్ స్క్వేర్ అవునో కాదో. తీన్ ఆన్ మెన్ కాదేమో. నువు మాట్లాడినది ఛైర్మన్ మావోతో కాదు కదా?'

గల గలా పడీ పడీ నవ్వాడు సుబ్బు.

'ఆ సంగతి నువు ఫ్రాయిడ్‌ని అడుగు. నీ సందేహం నాలాంటి' అని మధ్యలోనే ఆగిపోయాడు సుబ్బు. ఆ వాక్యాన్ని సుబ్బు అక్కడ తెంచేయడమే మంచిదయింది. లేదా సిగ్మండ్ ఫ్రాయిడ్‌నే పట్టుకున్నాడనుకోండి. దారి తప్పిపోవడం ఖాయం.

'ఇంతకీ ఆ మోనాలీసా సంగతి చెప్పు?'

అట్లాంటి విషయాలు ఫోన్‌లో మాట్లాడేవి కాదు. అంత ఆసక్తి నిజంగానే నీకు ఉంటే నువ్వు ఇంటికిరా. నీ కళ్లలో నీవే మోనాలీసాని చూడవచ్చు' అని ఫోన్ పెట్టేశాడు.

ఇంకా నిండా పాతికేళ్లు కూడా నిండని ఈ యువ పత్రికా రచయిత ఒక మోనాలీసాని ఇంటికి తెచ్చుకున్నాడా?

సుబ్బు ఫోన్ నెంబర్ కలిపాను. తియ్యడే.

ఆ మోనాలీసా ఎవరో తెలుసుకోవాలని నా కుతూహలం.

సుబ్బు చుట్టూ ఆ వయసువాళ్లు ఎందరో అమ్మాయిలు. వృత్తిపరంగా మోనాలీసాల్లాంటి అందాల విలాసినీ మణులను రోజూ కలుసుకుంటూనే ఉంటాడు. ఒక చిరునవ్వుతో తమ పాదాల చెంత పారేయగల దేవకన్యలు. పత్రికా ప్రపంచంలోనే పుట్టి, పత్రికా ప్రపంచాన్ని ఏలుతున్న క్లియోపాత్రను తలదన్నే ఢిల్లీ అమ్మాయిలు. అయినా ఎప్పుడూ సుబ్బు నోట మోనాలీసా ప్రసక్తి



విన్లేదు. ఇప్పుడు వాడికి తెలీకుండానే ఆ మాట జారి పడింది. తక్షణమే వాడి ఇంటికి వెళ్లి మోనాలీసాని కళ్లారా చూడాలన్న తపన ప్రారంభమయింది.

ఇంతకీ సుబ్బు మోనాలీసా పెయింటింగ్ సంపాదించుకున్నాడో ఏమో, ఆ మధ్య ఓ యువ చిత్రకారుడు బరోడా స్కూల్ ఆఫ్ ఫైన్ ఆర్ట్సులో మా చెల్లాయి క్లాస్‌మేట్, పిజీలో చేసినవాడు మోజుపడి మోనాలీసా ప్రతి కృతిని ఒరిజినల్ పెయింటింగ్ సైజులో పెయింట్ చేశాడు. చాలామంది యువ చిత్రకారులకు మోనాలీసా ఒక చిత్రంలా కన్పించదు. ఒక దేవతలా కన్పిస్తుంది. అట్లాంటి పెయింటింగ్‌ను సంపాదించుకున్నాడో ఏమో.

కొద్దిసేపటి తర్వాత సుబ్బే మళ్లీ ఫోన్ చేశాడు' ఇదుగో ఇంట్లో నేను ఇంకో రెండు గంటలు మాత్రమే ఉంటాను. ఎనిమిదిన్నరలోపు వస్తే సరే. లేదా మనం మరోసారి ఇద్దరికీ సదుపాయంగా ఉన్న సమయంలో కన్నాట్‌ప్లేస్‌లో ఎక్కడన్నా కలుసుకుందాం సరేనా?' అన్నాడు.

ఈసారి మోనాలీసా ప్రసక్తి రానేలేదు.

మోనాలీసా సుబ్బు ప్రియురాలే అయితే సంభాషణ వేరే విధంగా ఉండేదే. ఇప్పుడు స్పష్టం. మోనాలీసా పెయింటింగే. ప్రేయసి మాత్రం కానే కాదు. సందేహం లేదు.

ఈసారి నేనే అడిగాను. 'అబ్రహం లింకన్‌తో ఇంకా ఏమేం మాట్లాడావో చెప్పు? ఒబామా యు.ఎస్. కొత్త దేశాధ్యక్షుడుగా ఎన్నికయినప్పుడు... అమెరికా కెన్యా మిశ్రమ జాతికి చెందిన ఒక సామాన్య పౌరుడు. షికాగో నుండి సెనేటర్ కావడమే గొప్ప. ఇప్పుడు ప్రపంచంలో ఏకైక సంపన్న అగ్రరాజ్య అమెరికాకి దేశాధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డాడు కదా?'

స్వచ్ఛమైన మానవతా విలువలతో, సమానత్వ ధర్మ సూక్ష్మతను పాటించే ప్రజాస్వామ్యం అంటే – అదే. అట్లా ఉండాలి నిజమైన ప్రజాస్వామ్యం. కెన్యా నల్లజాతి తండ్రికీ, అమెరికా శ్వేతజాతి తల్లికీ పుట్టిన బిడ్డ అమెరికా శ్వేతసౌధంలో అడుగు పెట్టడం. మన దేశంలో చూడండి ఒక ప్రధాన మంత్రి కోడలిని, ఒక ప్రధానమంత్రి సతీమణిని ఇన్ని దశాబ్దాలు గడిచినా ఇంకా ఇటలీ దేశవాసి గానే ముద్ర వేస్తున్నారు. సిగ్గుచేటు. ఒకానొక ప్రధాన జాతీయ రాజకీయపక్షానికి చెందిన అగ్రశ్రేణి నాయకురాలు శ్రీమతి సోనియా గాంధీని ప్రధానమంత్రి పదవికి ఎన్నుకున్నట్టయితే తాను శిరోముండనం చేసుకుంటానని ప్రతిజ్ఞ చేసిన ఉదంతం గుర్తొచ్చింది. జాతీయ అభిమానం ఉప్పొంగిందామెలో. మహాత్ముని కాల్చిచంపిన గాడ్సే వారసుల దేశభక్తి అది. మన రాజకీయ విలువలు చైతన్యం ఏ పాటివో ఇప్పుడన్నా అర్థమయిందా?'

అమెరికా తల్లికీ కెన్యా తండ్రికీ అమెరికా గడ్డ మీద పుట్టిన వాడు ఒబామా. శ్రీమతి సోనియా గాంధీ నెహ్రూ వంశానికి చెందవచ్చు గాక. ఈ గడ్డ మీద పుట్టలేదు కదా.' అని నా కళ్లు తెరిపించాడు సుబ్బు. ఈ సూక్ష్మదృష్టిలోనే సుబ్బు పత్రికా రంగంలో నెగ్గుకొస్తున్నాడు అనిపించింది.

'చెప్పు ఇంతకీ ఒబామా గురించి లింకన్ ఏమన్నాడో?'

'నాకా సంగతి స్ఫురించలేదు. నేను అడగలేదు' అని అంతలోనే 'పూర్వ జన్మలో లింకన్ ఒక సెయింట్ ఏమో?' అన్నాడు.

'బాగు బాగు' అన్న నా మాటలు విని మురిసిపోయాడు.

'పూర్వజన్మలనీ, పునర్జన్మలనీ నేను – అంటే ఈ సుబ్బు గట్టిగా నమ్ముతాడు'

'తెలుస్తూనే ఉంది. నువ్వు నీ గత జన్మలో రష్యాలోనే పుట్టావో ఏమో. అందుకే రెడ్‌స్క్వేర్ గోపురాలు స్వప్నాల్లో నీకు కనిపించాయో ఏమో?' అని నవ్వు ఆపుకోలేక గట్టిగా నవ్వాను.

'త్రేతాయుగంలో కౌసల్యా దశరథ మహారాజులు తనయుడై అవతారం దాల్చిన శ్రీరామచంద్రుడే ద్వాపరయుగంలో దేవకీ వసుదేవుల సుతుడై శ్రీకృష్ణుడుగా –' అని సుబ్బు అంటూంటే.

'అవును. నేనూ నమ్ముతాను. వాళ్లు పుట్టిన పుణ్యభూమి ఇది'

'రేపు మా ఇంట్లో మా అమ్మ పుట్టినరోజు జరుపుకుంటున్నాం. దీని కోసమే మా అక్క వాళ్ల ఆఫీస్ పని ప్రత్యేకంగా వేయించుకుని లాస్ ఏంజిల్స్ నుండి వారం దినాల క్రిందట వచ్చింది. స్నేహితుల్ని కొద్ది మందిని మాత్రమే పిలిచాము. నువ్వూ మాలతిగారు వస్తే అమ్మ చాలా సంతోషిస్తుంది'

సుబ్బు ఆహ్వానం.

సుబ్బు అమ్మగారు శ్రీదేవి తెలుగులో ప్రసిద్ధ రచయిత్రి. అమ్మను చూట్టానికి ఇది మంచి అవకాశమే. కాని మేముంటున్నది ఈస్ట్ నిజాముద్దీన్. సుబ్బు జనక్‌పురి దాటిన తర్వాత ద్వారక. ఇట్లాంటి కార్యక్రమాలకు సెలవు దినం కావలసిందే. రాత్రి పూట వెళ్లి రావటం ఇబ్బందే. మాలతి ఏముంటుందో. మోనాలీసాని చూడవచ్చు.

వారం పద్దినాలు గడిచాయి. మా కుటుంబ వైద్యుని సంప్రదించవలసిన అవసరం ఏర్పడింది. ఆ ఆదివారమే మేము ద్వారక వెళ్లాలనుకున్నాము. సుబ్బును చూడవచ్చు. అమ్మను చూడవచ్చు. ఈ స్వాప్నికుని కన్నతల్లిని ఈసారి ఇంటర్వ్యూ చెయ్యాలని కూడా చాలా రోజులుగా అనుకుంటున్నాను. ఆ సంగతి 'ఇదుగో మీ ఊరు వస్తున్నాము. మాలతీ నేను అని చెప్పాలని సుబ్బు సెల్‌కి ఫోన్ చేశాను–.

సుబ్బు పలికాడు.

'ఎక్కడున్నావ్ సుబ్బూ?' అని అడిగితే..

'తాజ్ దగ్గర ఉన్నాను. అంటే హోటల్ తాజ్ అనుకుంటావేమో కాదు. ఆగ్రాలో షాజ్‌హాన్ చక్రవర్తి నిర్మించిన తాజ్‌మహల్ దగ్గర ఉన్నాను' అన్నాడు.

ఏదన్నా పత్రికా కార్యక్రమమా? లేదా ఏ ఎన్నారై స్నేహితుడో వస్తే ఆయనతో వెళ్లాడా లేదా ఏ విదేశీ పర్యాటకునికి తోడుగా వెళ్లాడో తెలుసుకోవాలని అడిగాను.

'రాత్రి ముంతాజ్ మహరాణి స్వప్నంలో కన్పించింది. వేకువనే బయల్దేరి ఆమె పాదాలచెంతకు చేరుకున్నాను' అని అలంకార ప్రాయంగా చెప్పాడు.

బావుంది. ఏ సినిమా తారనో, ఊర్వశి తిలోత్తమ వంటి దేవకన్యనో స్వప్నాలలో చూడవలసిన వాడు శతాబ్దాల క్రితం సమాధిలో ఒరిగి పోయిన ముంతాజ్‌ని స్వప్నంలో చూశాడంటే సుబ్బుకు పెళ్లి పీటల మీద కూర్చునే యోగం దగ్గర పడిందన్నమాట.

'ముంతాజ్ మహరాణితో మాట్లాడేవా మహానుభావా?' అడిగాను.


'ఆమెతో మాట్లాడటానికి అంటే. నేను స్వప్నంలో ఆ మహరాణి? చూశానని చెప్పాను. ఆమె ముందు మౌనంగా కూర్చున్నాను.

'కనీసం ముంతాజ్ మహరాణి నీతో మాట్లాడి ఉండాలి కదా?'

ఆమె కూడా మాట్లాడలేదు. ఎంతో శాంతంగా నన్ను చూసింది.

కొంతసేపటి తర్వాత నా కళ్లల్లోంచి సెలయేరుగా కన్నీళ్లు. ఆ కన్నీళ్లను ఎంతకీ ఆపుకోలేక పోయాను.'

సెల్ ఆఫ్ చేసినట్టుంది.



'ఆ జన్మలో ఆమె తన తల్లి అంటాడో ఏమో. సుబ్బు ఔరంగ్‌జేబ్ కాదు కదా!'

ఏ భాగ్యమో వరించి వచ్చి ప్రేమలో తారసపడినప్పుడు చివరకు లభించేవి కన్నీళ్లే. ఆ కన్నీళ్లు అతడి హృదయంలో పేరుకుపోయిన క్షుద్రత్వాలని, కల్మషాలని అన్నిటినీ కడిగి శుద్ధిచేసి ఉంటాయి. సుబ్బు ఇక మీదట కొత్త సుబ్బు. చూడాలి.

ఆ సాయంత్రం సుబ్బు ఫోన్‌చేశాడు. నేను ఆఫీస్ నుండి ఇంటికి వస్తున్నాను. ఇంకా సుబ్బు ఆగ్రాలోనే ఆ యమునా నది ఒడ్డునే ఉన్నాడనుకున్నాను. 'ఎప్పుడొస్తున్నావు ఊళ్లోకి?' అని అడిగాను.'ఊళ్లోనే ఉన్నాను. ఆఫీసులో'రేపు ఉదయం డాక్టర్ అపాయింట్‌మెంట్ ఉంది. పదకొండున్నర కల్లా మీ ఇంట్లో ఉంటాం. ఆదివారం కదా. కావలసినంత తీరిక. నువ్వు ఇంట్లో దొరుకుతావా?'

'కుదరదు. రేపు ఆ సమయంలో నాకు విమానాశ్రయం డ్యూటీ పడింది. మా న్యూయార్క్ కరస్పాండెంట్. అమెరికన్- వస్తున్నాడు. ఆయన్ని రిసీవ్ చేసుకుని మా గెస్ట్‌హౌస్‌లో దించి ఇతర ఏర్పాట్లు చూడాలి. ఆయన భార్యా సమేతంగా వస్తున్నాడు. ఇకపోతే అమ్మ కూడా ఇంట్లో ఉండదు. అమ్మ స్నేహితురాలు నిన్న ఇంటికి వచ్చి అమ్మని తనతో వాళ్ల ఇంటికి ఎస్.డి.ఎ. (సఫ్దర్‌జంగ్ డెవలప్‌మెంట్ ఏరియా) ఢిల్లీలో ఒక ఆధునిక నివాస ప్రాంతానికి తీసుకుపోయింది' అన్నాడు.

దిన పత్రికల్లో ముందు నేను చదివేది క్రీడల పేజీలనే. వార్తల పతాక శీర్షికలు చూడాలని కూడా అన్పించదు. క్రికెట్, టెన్నిస్, ఫుట్‌బాల్, హాకీ ఈ క్రీడాకారుల వార్తలు నాకు పెద్ద ఆకర్షణ. టీవీలో కూడా నేను చూచేది ఈ క్రీడల చానల్సే. భారత్ - ఆస్ట్రేలియా జట్ల మధ్య ఫిరోజ్‌షా కోట్లలో మూడవ టెస్ట్ మేచ్ రెండో రోజు భారత జట్టు మొదట ఇన్నింగ్స్ ఏడు వికెట్ల నష్టానికి 613 పరుగులు చేసి డిక్లేర్ చేసింది. ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా జట్టు వికెట్ నష్టపోకుండా ఇరవైరెండు ఓవర్లలో 50 పరుగులు చేసింది. ఈ ఆట చూట్టానికే ఆఫీస్‌కి నిన్న సెలవు పెట్టుకున్నాను. అయితే ఫలితం దక్కింది. భారత జట్టులో గౌతమ్ గంభీర్, వివిఎస్ లక్ష్మణ్‌లు ఇద్దరూ డబుల్ సెంచరీలు చేసి చరిత్ర సృష్టించారు. ముందు రోజు ఆట మొత్తం చూసినా రెండో రోజు పత్రికల్లో ప్రతి అక్షరం చదవాల్సిందే. నా క్రికెట్ పిచ్చి గురించి మాలతి ఫిర్యాదులు మామూలే. ఉదయం సుబ్బు మా ఇంటికి వచ్చినప్పుడు సుబ్బుతో కూడా ఈ ఫిర్యాదు చేసింది.

'నాకూ ఆ పిచ్చి ఉంది తల్లీ. సమాజానికి హాని కలిగించనదీ, మన మనసుకు హాయి కలిగించేదీ జీవితంలో ఏదో ఒక పిచ్చి ఉంటేనే ఆరోగ్యం. ఒకప్పుడు కనీసం రంజీ ప్లేయర్‌నన్నా అవుతాననుకున్నాను. చివరకు దారి ఇటు తిరిగింది. నొసటిరాత. అయితే నాకీ పత్రికా ప్రపంచం ఇప్పుడు అల్లా ఉద్దీన్ అద్భుత దీపం అయింది. నేను ఆ దీపాన్ని పట్టుకుని ఏది తలుచుకుంటే అది - వచ్చినాకు లభిస్తుంది. ఎన్నెన్ని వరాలు కురిపించిందో. నా రిపోర్టర్ ఉద్యోగం. ఒక నిచ్చెన మాత్రమే. న్యూయార్క్ టైమ్స్, వాషింగ్టన్‌పోస్ట్, గార్డియన్ వంటి అంతర్జాతీయ పత్రికలకు ఎదగడమే నా లక్ష్యం. అబ్రహాం లింకన్ వంటి మహా నాయకులు నన్నాశీర్వదిస్తున్నారు' అని మాలతికి హితవు పలికి ఆ ఉదయం మాతో పాటు గడిపి మా ఆవిడ పెట్టిన అల్లం పెసరట్లను మెచ్చుకుంటూ వెళ్లాడు.

క్రికెట్ తర్వాత పేజీలు తిరగవేస్తుంటే మధ్య పుటల్లో ఒకచోట 'పాపాయి దొరికింది' అని చిన్నారి పాపాయి ఫోటోతో ఏడెనిమిది వాక్యాల సింగిల్ కాలమ్ వార్త కనిపించింది. ఈ వార్తలు మామూలే. నిత్యం ఉండేవే. అయితే ఈ పాపాయి ఎంతో ముద్దొస్తున్నది. పాపాయి తప్పిపోయి ఇతర్లకు దొరికిందా? లేక పాపాయిని కావాలనే తల్లిదండ్రులు లేదా పెంచుతున్న వాళ్లు విడిచి పెట్టేశారా? దాదాపు రెండేళ్లు పెంచిన తల్లి దండ్రులు కావాలనే విడిచిపెట్టేసి ఉంటారంటే వార్త చదువుతుంటేనే కన్నీళ్లు కురవసాగాయి. ఎందుకు ఎవరు విడిచి పెట్టారు? శత్రుత్వంతో చేసిన పని కాదు కదా? మా వంటి సంతానం లేని వాళ్లకి ఆ పాపాయి దొరక్కూడదా? ఆ పాపాయి మాకే దొరికితే పెన్నిధి దొరికినంత సంతోషించే వాళ్లం. ఆ ఏడు కొండలవాడే ఇచ్చాడని మొక్కులు తీర్చుకునే వాళ్లం.అంతలో ఫోన్ మోగింది. అచ్యుతానందన్ మాట్లాడుతున్నాడు. రాత్రి మాధవకూర్సే కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడట. ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో చేర్చారట. ఆఫీస్ పని మీద ఇవాళ మాధవ్‌కూర్సే ముంబయి వెళ్లాల్సి ఉంది. ఒఎన్‌జిసి బాంబే హై పని మీద. నన్ను వెళ్లమంటారో ఏమో ఇప్పుడు. మా బాస్‌కి ఫోన్ చేశాను. ఉదయం పది గంటలకే ఫ్లయిట్.

'నువ్వే వెళ్లాలి. కూర్సే ఇంట్లో పేపర్స్ ఉన్నాయి. మీ ఇంటికి దగ్గరే కదా. వెంటనే వెళ్లి ఆ పేపర్స్ తీసుకోండి. మిసెస్ కూర్సే గారితో మాట్లాడి మీకు ఆ పేపర్స్ ఇవ్వమని చెప్తాను'ఉదయం ఏడు అవుతున్నది. ఇంకా స్నానాదులు కాలేదు. మిసెస్ కూర్సేతో మాట్లాడాను. అదృష్టవశాత్తూ ఆమె దొరికారు ఫోన్‌లో. రాత్రంతా ఆస్పత్రిలో ఉంది. పది నిమిషాల క్రిందటే ఇంటికి వచ్చారట. బెనర్జీ ఫోన్ చేసి వివరాలు చెప్పారట. మాధవ్ కూడా ఆ పేపర్స్ సంగతి తనతో చెప్పారట.

దాదాపు వారం పది దినాలు తర్వాతనే మళ్లీ సుబ్బుతో మాట్లాడుకోవటం.

నేను ముంబయిలో ఉండగా సుబ్బు ఫోన్.

'మీ ఇంటి దగ్గర్లో ఉన్నాను. ఇప్పుడొస్తున్నాను. ఆఫీస్ నుండి ఇల్లు చేరుకున్నావో లేదో అని కనుక్కుందామని'.

సామాన్యంగా అయితే ఆ సమయానికి ఆఫీస్ నుండి ఇల్లు చేరుకునే వాడినే.

'ఆఫీసు పని మీద ముంబయిలో ఉన్నాను'

'ఎప్పుడొస్తున్నావు?'



# ఎంజాయ్‌మెంట్ అంటే అదీ....ప్రియమణి

"సినిమాల్లోకి రాకముందు నేను చేసిన ఎంజాయ్‌మెంట్ మరెవ్వరూ చేసి ఉండరు. అప్పట్లో ఫ్రెండ్స్‌తో తెగ షాపింగ్ చేసేదాన్ని. షాపింగ్ చేయడం అంటే మనసుకు నచ్చినవి కొనుక్కొని రావడం కాదు. స్నేహితులతో కలిసి బజారులో తిరుగుతూ అల్లరల్లరి చేసేదాన్ని. నా స్నేహితులు ఐదారుగురు ఒక గ్రూప్. మేమందరం పెద్దగా మాట్లాడుకుంటూ, దారిన పోయేవాళ్లను కామెంట్ చేసుకుంటూ సరదాగా అన్ని షాపులూ తిరిగేవాళ్ళం. అలాగని కనపడివన్నీ కొనేసేవాళ్ళం కాదు. రోడ్డున పోయేవాళ్ళు మా అల్లరి భరించలేకపోయే వాళ్ళు. ఎవరేమనుకున్నా పెద్దగా పట్టించుకునే వాళ్ళం కాదు. సినిమాల్లోకి వచ్చిన తరువాత ఆ ఎంజాయ్‌మెంటే లేదు. వీలు దొరికినప్పుడల్లా ఒక్కదాన్ని అయినా షాపింగ్‌కి వెడతాను. షాపింగ్ అంటే నాకు అంత ఇష్టం! ఈ ఫీల్డులో కూడా స్నేహితులు ఉన్నారు కానీ, మనసుకు దగ్గరగా వచ్చిన వాళ్ళు దాదాపు లేరనే చెప్పాలి. గతంలో నేను అల్లరి చేసిందంతా ఆడపిల్లలతోనే....బాయ్ ఫ్రెండ్స్ అప్పుడూ లేరు, ఇప్పుడూ లేరు. నేను చాలా బుద్ధిమంతురాలిని" అంటూ తాను చేసిన చిలిపి పనులను ఓ ఇంటర్వ్యూలో నెమరు వేసుకుంది ప్రియమణి.

'కొత్త స్వప్నం ఏదన్నా వచ్చిందా!'

'చాలా అద్భుతం, అపురూపమైన స్వప్నం వచ్చింది. ఫోన్‌లో చెప్పేది మాత్రం కాదు. ఒక్కరితో, ఒక్కరికే చెప్పేది కూడా కాదు. కనీసం పది పదిహేను గురు ఉండాలి. ఒక చోట ప్రశాంతంగా కూర్చోవాలి. వీలయితే ఏదన్నా ప్రార్థనామందిరం ఆవరణలో మనం ధ్యానముద్రలో కూర్చోవాలి. అప్పుడు వివరంగా ఆ స్వప్న వృత్తాంతంబు వినిపించెదను. భగవద్గీతలో శ్రీకృష్ణ భగవానుడు చెప్పినట్లు కళ్లకు కట్టినట్టు చెప్పగలవాడను'.నాకు స్వప్నాలు రానేరావు. వచ్చినా అసలు గుర్తుండనే ఉండవు.




# పొద్దుగూకని పగటిలా

*గడప గడపకూ తిరుగుతాను*
*గుప్పెడు గవ్వలు అడుక్కుంటాను*
*గవ్వలేం చేసుకుంటావు*
*అవి బువ్వ కాదు కదా!*
*బువ్వ కాదు గానీ*
*వాటికో గొంతుంటె*
*గాలి ఊదే స్వరాలన్నింటినీ*
*తమ గొంతులో బంధిస్తాయి.*
*అవసరమొచ్చినప్పుడు*
*అదే పనిగా పాడతాయి.*
*శరీరపు లోతుల్లో తారాడతాయి.*
*గవ్వల చెవులకు బెజ్జం పెట్టి*
*దారం గుచ్చి - దండలా*
*కాళ్ళకు కట్టుకుంటే*
*చిన్ని కృష్ణుడెందుకు పనికొస్తాడు?*
*సర్రున జారిన తాచుపాము శబ్దాలపై*
*కదులుతున్న పాదాలు*
*కోడి పుంజుల్లా గవ్వల పందెం వేస్తే*
*ముక్కులు నెత్తురు లోడినా - ఏదీ వెనక్కి తగ్గదు*
*గడప ముందు నుంచుని గవ్వ నూదితే*
*కాళీమాత కదిలొచ్చి*
*గుప్పెడు గింజలు జోలెలో వేసిపోతుంది.*
*అవి క్రమంగా మోయలేని మనసై*
*బరువెక్కి పోతాయి.*
*సముద్రమంతా గాలించి*
*ఒడ్డుకొచ్చి వల దులిపినట్టు*
*ఇప్పుడు మీముందు దులుపుకుంటా*
*రకరకాల మీన క్షేత్రాల్ని*
*ఇక సంచి ఎంతకూ ఖాళీగాదు*
*పొద్దుగూకని పగటిలా!*

-కె.శివారెడ్డి
**040-24064195**

అనుకున్నట్టే మూడో రోజే ఢిల్లీ తిరుగు ప్రయాణం. సుబ్బు దొరకలేదు. ఇంట్లో లేడు. సెల్ స్విచ్ఛాఫ్ వస్తున్నది. ఆ రోజు నాలుగైదు సార్లు చేసినా సమాధానం అదే. ఏ ప్రెస్ కాన్ఫరెన్స్‌లోనో, లేదా ఎడిటర్ దగ్గరో ఉన్నాడో ఏమో. ముందుగా అనుకుని మా స్నేహితుల్ని పోగుచేసి ఏ బిర్లామందిర్ ఆవరణలోనో, లేదా హరేకృష్ణ మందిరంలోనో ఓ సాయంత్రం సుబ్బుతో గడపవచ్చు.

మాధవ్‌కూర్సేకి ప్రాణాపాయం తప్పింది. ఆస్పత్రిలో కనీసం ఇంకో నెల దినాలు చికిత్స తీసుకోవాలి. ఆస్పత్రి నుండి వచ్చిన తర్వాత మరో మూడు మాసాలు ఇంట్లో చికిత్స కొనసాగించాలి. తలకి అట్లాంటి చోట గాయమయితే బతికేవాళ్లు నూటికో కోటికో ఒకరట. మాధవ్ అదృష్టవంతుడు. మాధవ్‌కి ఇద్దరు పాపాయిలు. పెద్దపాపాయి అశ్విని నాలుగేళ్లది. చిన్నపాపాయి కార్తీక ఇంకా రెండేళ్లు కూడా లేవు. ఒక్క ప్రమాదకరమైన ఆపద నుండి బైట పడినందుకు మా ఆఫీస్ సిబ్బంది - దాదాపు నాలుగు వందల మంది సంతోషించారు. ఆఫీస్ పనిమీద వెళ్లి ప్రమాదంలో చిక్కుకున్నందున మాధవ్ వైద్య చికిత్స ఖర్చులన్నీ ఆఫీసు భరించింది. మా సంస్థ ఉన్నతాధికారులు సైతం పుష్పగుచ్ఛాలతో వచ్చి ధైర్యం చెప్పి వెళ్లారు.

మిసెస్ కూర్సే నాతో చెప్పిందేమిటంటే తిరుమలలో వెలసిన కలియుగ దైవం ఆ శ్రీ వేంకటేశ్వరుడే తన భర్త ప్రాణం కాపాడినాడు. ఆ ఆపద మొక్కుల వాడిని మాధవ్ కోలుకున్న తర్వాత దర్శించుకుంటామని ఆమె మొక్కుకున్నదట. మాధవ్ కూర్సే తల్లిదండ్రులు ఇప్పుడు తనతోనే ఉన్నారంట. నిన్ననే బెంగుళూరు నుండి వచ్చారట. మిసెస్ కూర్సే ఇంగ్లీషులో పోస్ట్‌గ్రాడ్యుయేట్. ఇప్పుడు పిహెచ్‌డి చేస్తున్నది. ఢిల్లీ యూనివర్సిటీ. స్వంత ఊరు బెంగుళూరే అయినా తండ్రి బదిలీతో ఢిల్లీ వచ్చి ఇక్కడ పీజీ చేసింది. వారిది ప్రేమ వివాహం.

సుబ్బును కలుసుకోవడం కుదరలేదు. ఆ భగవద్గీత స్వప్నం ఏమిటో వినాలని కుతూహలంగా ఉంది. ఇది మరో పూర్వజన్మ స్వప్నమో ఏమో.

ఈసారి సుబ్బునే ఫోన్ చేశాడు.

'ఏమిటి రాత్రి తొమ్మిదింటికే సెల్ స్విచ్ఛాఫ్ చేసి పండుకుంటావా?' అడిగాడు. స్విచ్ఛాఫ్ చేసే అలవాటులేదు. బైట ఉన్నానేమో. సెల్ ఇంటి దగ్గర మరచిపోయానేమో. లేదా స్విచ్ఛాఫ్ చేసానేమో ఏమో. ఏ సంజాయిషీ చెప్పలేక -'ఏమిటి సంగతి?''ఒక ఆపదలో ఇరుక్కున్నాను. నువ్వైతేనే నన్ను ఆ సమయంలో కాపాడగలవని ఫోన్ చేశాను. నువ్వు ఒక ఫోన్‌చేస్తే నేనా ఆపద నుండి బైట పడేవాడినే. ఆ ఆపద పూర్తి పాఠం, మన మిత్రులతో వేరెవ్వరికీ చెప్ప కూడదన్న షరతుతో మనం కలుసుకున్నప్పుడు చెప్తాను''ఇంతకీ ఆ ఆపద నిజ జీవితంలో వచ్చిందా? స్వప్నం లోనా?'ముగ్ధమనోహరమైన ఒక నవ్వు నవ్వి 'ని-జ-జీ-వి-తం-లో జ-రి-గిం-ది' అన్నాను ప్రతి అక్షరాన్ని ఒత్తి పలుకుతూ.

తర్వాత మూడు నాలుగు దినాలకి అనుకోకుండా ద్వారక వెళ్లాము మేము. మా డాక్టర్ 'ఉదయమే రండి. వారం రోజులు నేను ఊళ్లో ఉండను' అని చెప్పటంతో నేను ఆఫీస్‌కి సెలవ్ పెట్టాను. మాలతికి అనారోగ్యం. హోమియో వైద్యం, ఆ మందులు బాగా పన్జేస్తున్నాయి. మా అమ్మకి పదేళ్లుగా హింసించిన కీళ్ల నొప్పులు ఆరు నెలల్లో నయం చేసారాయన. తొమ్మిదికే డాక్టర్‌తో మా పని ముగిసింది. దగ్గర్లోనే సుబ్బు. వస్తున్నట్టు ముందుగా ఫోన్ చెయ్యకుండా వెళ్లాము. పైగా సెల్ తెచ్చు కోలేదు. సుబ్బు ఇంట్లో ఉన్నా లేకపోయినా అమ్మనన్నా చూడవచ్చు.

ఆ భగవద్గీత స్వప్నం కన్నా నాకు మోనాలీసా ముఖ్యం. మోనాలీసాను చూసే భాగ్యం లభించింది.

వింతల్లో వింత. సుబ్బు ఇంట్లో ఉన్నాడు. సంతోషంగా స్వాగతం చెప్పాడు. సుబ్బు ముఖంలో ఆనందాన్ని కళ్లార్పకుండా చూశాము.

అమ్మ వచ్చి మాలతిని అక్కున చేర్చుకుని లోపలకు తీసుకుపోయింది.

విశాలమైన ముందు గదిలో పదిమంది మిత్రులు సదుపాయంగా కూర్చునేందుకు విలాసవంతమైన సోఫాసెట్. ఉత్తమ అభిరుచిని తెలియచెప్పే కిటికీ తెరలు. గోడకి వివేకానందుడి కేన్వాస్ పెయింటింగ్. రెండూ బై మూడు అడుగుల కొలతలతో నిలువు పెయిటింగ్. భగవత్ కళతో మనోహరంగా ఉంది. ఆ పెయింటింగ్‌ను చూస్తూ ఎంతసేపన్నా కూర్చోవచ్చు.

సుబ్బు మాట్లాడటం లేదు.

తర్వాత ఒక చీటి నా చేతిలో పెట్టాడు సుబ్బు.

'ఇవాళ మౌన వ్రతం'

నవ్వుకున్నాము.

'మేము చాలారోజులు తర్వాత మీ ఇంటికి స్వయంగా వచ్చిన శుభ సందర్భంగా నువ్వు ఇవాళ మౌనవ్రతం భంగం చేసుకుని మరో రోజుకి వాయిదా వేసుకోవాలి. ఇవేళ మాతో మాట్లాడాలి. తప్పదు' మాలతి ఒత్తిడి.

కళ్ల చూపుల భాష మొదలయింది. ససేమిరా కాదన్నాడు.

గలగలా ప్రవాహంలా మాట్లాడే సుబ్బు మౌన వ్రతం గురించి నేను విన్లేదు. కొత్తగా ఉంది.

ఇదెప్పటి నుండి?

కాగితం మీద రాసి చూపించాడు. 'ఒక ఏడాదిగా' అని.

మౌనం మన ఆరోగ్యానికి మంచిదని తెలుసు.

అది ఒక ఔషధం అని కూడా చెప్పుకుంటారు. మన మునిపుంగవులు, ఋషులు, యోగులు మౌనంతోనే ఆధ్యాత్మిక స్ఫూర్తి పొందారో ఏమో. అమ్మ చెప్తున్న ముచ్చట్లు వింటున్నాము. అనంతపురంలో శ్రీ సత్యసాయి కళాశాలలో లెక్చరర్‌గా చేస్తున్న చిన్నమ్మాయి వచ్చి ప్రశాంతి నిలయంలో స్వామి సన్నిధి కొన్నిరోజులు గడిపి వెళ్లమంటున్నదట. పెద్దమ్మాయి లాస్ ఏంజిల్స్ రమ్మంటున్నదట. 'వీడు పెళ్లి చేసుకుంటే తప్ప – మేము ఎక్కడికీ కదిలేట్టు లేదు' అని ఆమె ఫిర్యాదు.

సుబ్బు నాన్నగారు తన పదవీ విరమణ అనంతరం గత రెండేళ్లుగా సౌదీలో ఒక బహుళ అంతస్తుల భవన నిర్మాణంలో స్ట్రక్చరల్ ఇంజనీర్‌గా సలహా సంప్రదింపులు అందిస్తున్నారు. మధ్యమధ్య ఢిల్లీ వస్తున్నా పది పదిహేను రోజులు కన్నా ఎక్కువ రోజులు ఇక్కడ ఉండటమే లేదు. రియాద్‌లోనే. ఇంకో రెండు నెలల్లో ఆ కొలువు ముగుస్తుంది. తర్వాత ఆయన ఇక్కడే ఉంటారో లేక చిన్నకుమార్తెను చూసివచ్చి లాస్ ఏంజెల్స్ ప్రయాణం కడ్తారో.అమ్మకి చేతి సంజ్ఞలతో, కళ్లతో చెప్పాడు. ఆ మధ్యాహ్నం మా భోజనం అక్కడే.తీరిగ్గా అక్కడ ఓ పూట గడపాలనే ఉంది మాకు. మోనాలీసా రహస్యం తెలుసుకోవాలి.

ఈ మౌనవ్రతంలో భగవద్గీత స్వప్నం ఎట్లానూ కుదరదు. దానికి కనీసం ఓ పదిమందన్నా ప్రశాంతంగా ఒకచోట కూర్చునే ఏర్పాటు కావాలి. ముందుగా అనుకుని ఉంటే మా అమ్మను మాతోపాటే తీసుకు వచ్చే వాళ్లం. ఇంకో నలుగుర యిదుగురు మిత్రులను పోగు చేసుకోవడం ఇబ్బందేం కాదు. నా స్నేహితుల భార్యలు. వాళ్ల తల్లిదండ్రులు ఈ దగ్గర్లోనే ఉన్న వాళ్లను పోగు చేయవచ్చు. దొరికే వారే.

చెప్పడం మరిచాను. ఆ మధ్య ఒకరోజు కన్నాట్ ప్లేస్‌లో ఓ బుక్‌షాప్‌లో అనుకోకుండా సుబ్బు కలిశాడు. 'మా సంపాదకులు శ్రీ భవానీ ఘోష్ పుట్టినరోజు పండుగకి మీ ఊరొచ్చాను. మా ఆఫీస్ నుండి నేనొక్కడినే. ఆ రోజు చూడాలి. అక్కడ నలుగురయిదుగురు కేంద్ర మంత్రులు. సుప్రీమ్ కోర్టు న్యాయమూర్తులు. పార్లమెంట్ సభ్యులు. పత్రికా సంపాదకులు. విదేశీ రాయబార కార్యాలయాలకి చెందిన దౌత్యవేత్తలు... కళాకారులు... నాకు విచిత్రం అనిపించింది. అక్కడ ఓ ముప్పయ్యేళ్ల యువకుడు కన్పించాడు. మామూలు దుస్తులు, షూజ్. కళ్లద్దాలు. ఈ పెద్దలంతా... దౌత్యవేత్తలతో సహ ఆ యువకుడికి భక్తితో ప్రణామాలు చేస్తున్నారు. తర్వాత తెలిసింది. ఆ యువకుడు... అవతార పురుషుడిని. భగవత్ స్వరూపుడని.

నేను కూడా వెళ్లి భక్తి పూర్వకంగా ప్రణామాలు చేసుకున్నాను అని చెప్పాడు.

'ఇది కూడా ఒక స్వప్నమేనా?'

'నేను వాస్తవాలు చెప్పినా స్వప్నమే అనుకుని నా మాటలు తీసి పారేస్తారేమో అన్న భయం ఇప్పుడు పట్టుకుంది. ఇక మీదట నా స్వప్నాలు మీకు చెప్పనే చెప్పను' అన్నాడు సుబ్బు. మళ్లీ నవ్వాడు. సుబ్బు స్వప్నాలు మాకు ఆహ్లాదమే కాదు. అంతకు మించినదేదో ఉంది.

సుబ్బు అమ్మగారు శ్రీదేవి పది నిమిషాలు మాతో కూర్చుని తెలుగు సాహిత్యం గురించి, తనకు బాగా నచ్చిన తెలుగు ఇంగ్లీషు మహా రచయితల గురించి మాట్లాడారు. ఇప్పుడామె కొత్త నవల రాస్తున్నారట. దాదాపు ఆరేళ్ల విరామం తర్వాత. ఇప్పటివరకు రెండు వందల కథలు, ఆరు సంపుటాలుగా వచ్చాయని తెలుసు. నాలుగు నవలలు. ఇది ఇప్పుడు కొత్తగా రాస్తున్న అయిదో నవల. ఈ నవలలో గాయకులు, సంగీతకారులు, నర్తకులు, చిత్రకళాకారులు, రంగస్థల కళాకారులు ప్రధానపాత్రలు. ఇంకో రెండు నెలల్లో తన కొత్త నవల పూర్తవుతుందన్నారు. మంచి సంగీత జ్ఞానం ఉందామెకు. ఆమె పాడిన పాటలు ఇదివరలో విన్నాము. ఈసారి కూడా పాడించి వినాలని ఉంది. ఆ పని మాలతిది.

అంతలో ఇంట్లో ఎక్కడి నుండో పసిపాప ఏడుపు విన్పించింది. దాంతో ఆమె హడావిడిగా లేచి లోపలికి వెళ్లారు. ఆమె వెంట మాలతి.

'ఎవరీ పాపాయి?'

'ఎవరన్నా బంధువులొచ్చి ఇంట్లో ఉన్నారా?'

అనంతపురంలో ఉన్న చిన్నకుమార్తెకు ఇంకా పిల్లల్లేరు. పెద్దమ్మాయికి పిల్లలు ఉన్నారు. వాళ్లు పసిపాపలు కారు. పైగా వాళ్లు అమెరికాలో ఉన్నారు.

మా మౌనభాష సాగుతూనే ఉంది. కాగితాల మీద రాసి పెడ్తూ అందిస్తున్నాడు.

'సుబ్బూ, నీకు చాలా స్వప్నాలు వస్తున్నాయి. కాని ఎప్పుడూ శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, జీసెస్ క్రీస్తూ, బుద్ధుడు స్వప్నాలలో కన్పించరా? అట్లాంటి స్వప్నం వచ్చినా మాకు చెప్పవా?' అన్నాను.'వాళ్లంతా నిత్యం మా అమ్మకు కన్పిస్తూనే ఉన్నారు' అని ఓ కాగితం మీద రాసి ఇచ్చాడు.

ఆ వాక్యాన్ని నేను చదువుతున్నప్పుడు నా ప్రశ్నలన్నీ ఒక్కసారి ఆరిపోయాయి.

కొద్దిసేపటి తర్వాత మాలతి రెండేళ్లు నిండీ నిండని అందాల పాపాయిని ఎత్తుకుని, ఆ పాపాయి బుగ్గలమీద ముద్దులు కురిపిస్తూ తీసుకు వచ్చింది.

'ఈ పాపాయి గురించే ఫొటోతో పాటు పత్రికల్లో వార్త ప్రకటించింది. అమ్మ సెల్ నెంబర్ కూడా ఇచ్చాము. ఇంతవరకూ ఈ పాపాయి కోసం రాలేదు. పసిపాపలు దైవస్వరూపులు కదా' సుబ్బు ముద్దులొలికే అక్షరాల్లో ఈ వాక్యాలు.

పాపాయి ముఖంలో ఆ చిర్నవ్వుల అందం.

ఇప్పుడర్థమయింది సుబ్బు చెప్పిన మోనాలీసా ఎవరో!

*

రచయిత సెల్: 9959425321

